# నేడు గూడెంకు గులాబీ బాస్




## గులాబీమయంగా మారిన కొత్తగూడెం

- సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం
- వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు
- 80 వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు
- వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు
- రెండు లక్షల మజ్జిగ, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లు సిద్ధం
- స్టేడియంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 150 మంది వాలంటీర్లు
- స్టేడియం లోపల,బయట 8 భారీ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు



**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం గ్రౌండ్ ముస్తాబయింది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. కెసిఆర్ ప్రసంగించే సభ స్థలితో పాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కెసిఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కెసిఆర్‌కు స్వాగతం పలికే భారీ కటౌట్లతోపాటు ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది. నియోజకవర్గ మొత్తం అడుగడుగునా గులాబీ మాయమైంది. సభకు సుమారు 80,000 మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలోని వార్డులలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభా స్థలికి తరలించేందుకు సర్వసన్నద్ధమయ్యారు. ఈ భారీ బహిరంగ సభకు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, ద్విచక్ర వాహనలు, ఆటో, కార్ల ర్యాలీల ద్వారా పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ శక్తుల కృషి చేస్తున్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పార్టీ శ్రేణులు. వేలాదిగా తరలి రానున్న ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సభ పూర్తయ్యాక ప్రజలను ఇండ్లకు చేర్చేలా నాలికలు రూపొందించారు. సభ ప్రాంగణంలో ప్రజలు కార్యకర్తలకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. స్టేడియంలో 150 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తలకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టారు. సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తల కోసం రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లను సిద్ధం చేసి ఉంచారు. వాలంటీర్ల ద్వారా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించేలా స్టేడియం లోపల బయట 8 భారీ ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయించారు.













## సభాస్థలి, హెలిప్యాడ్ పరిశీలించిన వద్దిరాజు

**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల ఐదవ తేదీన జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభాస్థలి' ని, హెలిప్యాడును రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్థానిక ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వర రావుతో కలిసి శనివారం పరిశీలిం చారు. పనులను పర్యవేక్షించారు. వేదిక, సభాస్థలి ఏర్పాటు, సభికులకు ఎండ తగులకుండా పటిష్టమై న టెంట్లు వేయడం, వాహనాల పార్కింగ్ స్థలాలు, ప్రగతి మైదానంలో హెలిప్యాడును వారు పరిశీలిం చారు. పనుల పురోగ తిని పరిశీలించి, ఇంకా జరగాల్సిన వాటిని మరింత త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే వెంకటేశ్వరరావులు సిబ్బందిని ఆదేశించారు. పలు సూచనలు చేశారు. సలహాలిచ్చారు.

## హరిప్రియ హటావో..

# ఇల్లందు బచావో..

- దళిత బంధు స్కీం అడ్డుపెట్టుకొని మమ్మల్ని మోసం చేశారు
- మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఆదూరి రవి మాదిగ
- ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు ఆధ్వర్యంలో మాదిగ జేపీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### కాలికి గజ్జ కట్టి చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రచారం చేస్తాం..



**ఇల్లందు, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

హరిప్రియ హటావో ఇల్లందు నియోజకవర్గ బచావో నినాదంతో కాలికి గజ్జ కట్టి డప్పు సంకన పెట్టుకుని బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియా హరిసింగ్ నాయక్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రచారం చేస్తామని, దళిత బంధు స్కీం అడ్డుపెట్టుకొని రెక్కాడితే కానీ డొక్కాడని మాకు ఆశ చూపి రెండేండ్లుగా తిప్పుకుని మోసం చేశారని మాదిగ జేపీసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఆదూరి రవి మాదిగ విమర్శించారు. ఇల్లందు పట్టణ 6వ వార్డు ఎస్సీ కాలనీలో మాదిగ జేపీసీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు ఆధ్వర్యంలో మాదిగ జేపీసీ ఇల్లందు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఆదూరి రవి మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో దళితుల కోసం ఏర్పాటు చేసిన దళిత బంధు స్కీం అడ్డుపెట్టుకొని దళితులకు ఆశ చూపుతూ గత రెండు సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దళిత బంధు ఇస్తానని ఆశా చూపుతూ పని వదులుకొని ఆశతో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు విజయవంతం చేయడం కోసం ఏలాంటి ఆపద ఉన్న వదిలేసుకొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని, దళిత జాతిని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దళితులందరం ఏకతాటి మీదికి వచ్చి డిపాజిట్ రాకుండా చిత్తుచిత్తుగా ఓడ కొట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా హరిప్రియ హటావో ఇల్లందు నియోజవర్గం బచావో అన్న నినాదంతో ఇల్లందు నియోజకవర్గ మొత్తం దళితులందరం ఏకమై ప్రతి ఒక్క గడపకి స్వచ్ఛందంగా ఆ నినాదంతో ప్రచారం చేస్తూ హరిప్రియ ఓటమి ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దళితులు పెద్దన్న పాత్ర ఉందని తెలియజేస్తూ గల్లి నుండి ఢిల్లీ వరకు కాలుకు గజ్జ కట్టుకొని డప్పుకు సంక వేసుకుని ఆటపాటలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఘూనాని ఢిల్లీ పెద్దలకు వినిపించిన దళితులని, అదే విధంగా దళితులని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్‌ని ఓడకొట్టడానికి కోసం కాలుకు గజ్జ కట్టుకొని సంకకి డప్పు వేసుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రతి గడపకి తిరుగుతూ చిత్తుచిత్తుగా ఓడగోడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగురి కోటయ్య. మునగలేటి ముత్తయ్య. తగరం కొండలు. దమ్సాల్పాడి లక్ష్మణ్. స్టీఫెన్ తాడూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




#### సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను

# జయప్రదం చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలంలో ఈనెల 13వ తేదీన ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి మీ ముందుకు వస్తున్న నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరారు.



#### కూనంనేని గెలుపే లక్ష్యంగా

## ప్రచారంలో భాగస్వాములమవుతాం

- కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు

**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలుపే లక్ష్యంగా ప్రచార భాధ్యతలు స్వీకరించి, విస్తృతంగా ప్రచారంలో భాగస్వాములమవుతామని కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ నందు వారు మాట్లాడారు. సిపిఐ పక్షాన గెలిసిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షమే వహిస్తారని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజా పోరాటాలను విస్మరించే ప్రసక్తే ఉండదన్నారు. ఇటీవల మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు ప్రసారాలను, ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, ప్రజలకోసం పురుడుపోసుకున్న కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండా వదిలేదిలేదన్నారు. సిపిఐ పక్షాన గెలిసిని మరి కొందరు కౌన్సిలర్లు వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేసేందుకు, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. డబ్బు సంచులతో వస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలని, ప్రజలకోసం పని చేసే ఎర్ర జెండా అభ్యర్థి కూనంనేనిని గెలిపించుకొని చట్ట సభకు పంపాలని ప్రజలను వారు కోరారు.

## యువతుల కోసం 'ప్లాటినమ్ ఎవారా' సమకాలీన ఆభరణాలు

**హైదరాబాద్, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

మహిళలు ఎప్పుడూ మహారాణులే. ఆధునిక సమాజంలో అది కాస్త ఇంకా ఎక్కువనే చెప్పాలి. ఎందుకంటే, తమ మనస్సు చెప్పేది వింటూ సొంత మార్గాన్ని ఏర్పరచుకోవడానికి ఆధునిక మహిళలు వెనుకంజ వేయడంలేదు. ప్రయాణం అనేది స్వీయ ఆవిష్కరణతో ప్రారంభమవుతుంది. యువతులు తమ రెక్కలను 'బికమింగ్ మి' వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ప్రయాణంలో ప్రతి మైలురాయి ప్రామాణికమైన లోహంతో మాత్రమే గుర్తించాల్సి ఉంది. ఈ విధంగా అరుదైన, విలువైనదిగా 'ప్లాటినమ్'ను గుర్తించవచ్చు. యువతుల ఎంపిక చేసుకునే లోహం సమకాలీన డిజైన్ తో ఉండాల్సిన అవసరం ఉంది. నక్షత్రాల నుంచి పుట్టిన 'ప్లాటినం' ఈ గ్రహంపై ఉన్న అరుదైన లోహాలలో ఒకటిగా చెప్పొచ్చు. ప్లాటినం అనేది అరుదైనది, అసాధారణమైనది. పీజీఐ ఇండియా ప్లాటినం ఎవరా మహిళల సంతోషం కోసం కొత్త సేకరణను ప్రారంభించింది. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుంచి రూపొందించబడింది. కలలాంటి నమూనాలు, మోబియస్ లూప్‌లు, గ్రూవ్‌లు ప్రత్యేకమైన డిజైన్ కలదు. ఆమె తన జీవితాన్ని ఒక ఓపెన్ కాన్వాస్‌గా భావిస్తుంది. ప్రతి అనుభవం ఊహించని కలలతో ఆనందాన్ని ఇస్తుంది.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం



## ప్రజలే నా బలం ... బలగం

- బిఆర్ఎస్ హయాంలోనే అద్భుత అభివృద్ధి
- కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు ఆశీర్వదించండి..
- ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు స్థానం లేదు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- బాపన కుంట ఏరియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం



**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

నా జీవితం ప్రజా సేవకే అంకితమని, ప్రజలే నా బలం ... బలగం అని, బిఆర్ఎస్ హయాంలోనే అద్భుత అభివృద్ధి సాధించామని, కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు ఆశీర్వదించాలని, ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు స్థానం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపన కుంట ఏరియాలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధి జరిగింది అని అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. మ్యానిఫెస్టోలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పెరిగిన పెన్షన్ ఉచిత ఇన్సూరెన్స్ రూ.400కే సిలిండర్ ఇలా అనేక పథకాలను పొందుపరచమన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్లు విధులలో సిసి రోడ్లు ఇంటింటికి త్రాగునీరు 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు దళిత బంధు రైతు బీమా ఇలా అనేక పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుంది అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచానని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు స్థానం లేదన్నారు.

**కాంగ్రెస్ చెందిన సుమారు 150 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపన కుంట, శివలింగాపురం, ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 150 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు జోరు తగ్గదు స్పీడు ఆగదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలు నిరుపేదలకు చేరువయ్యాయన్నారు. అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. సామాన్యులకు మేలు చేసే విధంగా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందించింది అని ఆయన అన్నారు.





# మార్పు కోసం ఒక్క అవకాశం ఇవ్వండి

- ఓటుకు నోటు అనే సాంప్రదాయం మారాలి
- కొత్తగూడెం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్
- రామవరంలోని ప్రశాంత్ నగర్ ఏరియాలో ప్రచారం ప్రారంభం
- సతీమణి కృష్ణవేణితో కలిసి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ



**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

ఓటుకు నోటు అనే సాంప్రదాయం మారాలని ప్రశ్నించే తత్వం పెరగాలని మార్పు కోసం తాను సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని కొత్తగూడెం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం రామవరంలోని ప్రశాంత్ నగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ సతీమణి కృష్ణవేణితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రతి గడప గడపలో ఉన్న మహిళలను చిన్న పెద్దలను పలకరిస్తూ రూ.3000 కోట్ల అభివృద్ధిపై మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా గాని కొత్తగూడెంలో సమస్యలు పూర్తికాలేదంటే అభివృద్ధి ఏ లెక్కన జరిగిందో అర్థం చేసుకోవాలని మాట్లాడారు. ప్రచారాన్ని పెద్ద ఎత్తున ఆదరిస్తున్న జనం స్థానిక సమస్యలపై మాట్లాడుతూ మంచినీటి పంపులు సమయానికి రావడం లేదని వీధి దీపాలు వెలగడం లేదని కుక్కలు కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోలేదని సమస్యలను రేపు వచ్చే వారైనా పరిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇమంది గణేష్, రామకృష్ణ, దశరధరజువా. సమ్మక్క తాటి వెంకటేశ్వర్లు అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు కార్పొరేషన్‌కు

# సహకరించే వారికే మద్దతు..

- మున్నూరుకాపు కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలి
- మున్నూరుకాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్



**ఇల్లందు,నవంబర్ 4(కెరటం ప్రతినిధి)**

మున్నూరుకాపు కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలని మున్నూరుకాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ కోరారు. శనివారం స్థానిక కరెంట్ ఆఫీస్‌లోని పింగళి హెూండా షోరూమ్ నందు జరిగిన మున్నూరుకాపు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు కార్పొరేషన్‌కు సహకరించే వారికే రానున్న ఎన్నికల్లో మున్నూరుకాపు సంఘ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు కులస్తులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన వారిని గెలిపించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు మున్నూరుకాపు కార్పొరేషన్ కొరకు ఆలోచించాల న్నారు. తెలంగాణ ప్రభుత్వం మున్నూరుకాపు భవనం కొరకు కొకపేటలో 5 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మెరిట్ కలిగిన విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ,గ్రామాల కమిటీలను పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపు కులస్తులు ఐక్యమత్యంగా ఉన్నార న్నారు. ఎన్నికల్లో మున్నూరుకాపులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకుండా అణిచివేతకు గురవుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళా, యూత్, సీనియర్ సిటిజన్, ఉద్యోగులు, డాక్టర్లు, అడ్వకేట్స్ కమిటీలను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్నూరుకాపు కులస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలిపి వాటి పరిష్కారిస్తామని హామీ ఇస్తారో స్పష్టం చేశాకే మదత్తు ఇవ్వాలని కోరారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటైతే ప్రతి నియోజక వర్గానికి నిధులు కేటాయించడం సాధ్యమవు తుందన్నారు. మున్నూరు కాపు కులస్థుల పిల్లలు ఉన్నత చదువుల కొరకు విదేశాలకు, ఐఏఎస్, ఐపిఎస్ శిక్షణ కొరకు ఆర్థికంగా సహకరించవచ్చని కోరారు. అనంతరం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ రాజు, మున్నూరు కాపు సంఘ నాయకులు కోలా నర్సయ్య, కందుకూరి గణేష్, బండ్ల నకుల్, ఆది కోటేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ, ఇల్లందు పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పింగళి నరేష్ చంద్ర, మున్నూరు కాపు కులస్తులు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, రాజూరి మంజుల, కొక్కు సరిత, దిండిగల యాదిరెడ్డి, శేషు, పెద్దినేని రామకృష్ణ, రాజూరి వైశాక్, రాఘవరపు రాకేష్, కామిశెట్టి సైదులు, కామిశెట్టి దుర్గారావు, గూడ గోపాల్, పగడాల చందు, పెద్దినేని హరినాథ్ బాబు, పోతునూరి మాధవ్, మంద శంకరయ్య, వెన్నంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండవ రోజు రెండు నామినేషన్లు

- కాంగ్రెస్ పార్టీ నుంచి దాఖలు చేసిన కోరం కనకయ్య, భూక్యా మంగిలాల్ నాయక్




**ఇల్లందు,నవంబర్4(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఇల్లందు రెవెన్యూ అధికారి కార్యాలయంలో శనివారం రెండో రోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మాజీ ఎమ్మెల్యే, జిల్లా జడ్పి చైర్మన్ టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన కోరం కనకయ్య(63) కాంగ్రెస్‌ఐ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజే సారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని కనీస సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో విగలమయ్యారని ఆరోపిం చారు. రైతులకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే రైతు రుణమాఫీ, పంట నష్టం జీవో జారీతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంతో పాటు ఇల్లందులో సైతం ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, సూర్యం, మండల రాము తదితరులు పాల్గొన్నారు.




**కాంగ్రెస్ నుంచే నామినేషన్ దాఖలు చేసిన భూక్యా మంగిలాల్ నాయక్**

టేకులపల్లి మండలం తౌర్య తండ గ్రామానికి చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి భూక్యా మంగిలాల్ నాయక్(49) సైతం కాంగ్రెస్‌ఐ తరపున నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ హై కమాండ్ తనకే ఇల్లందు టికెట్ ప్రకటిస్తుందని దృఢ సంకల్పంతో నామినేషన్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. పార్టీ టికెట్ కేటాయించిన మరుక్షణం ప్రజల ఆశీర్వాదాలతో భారీ ర్యాలీతో మరో మరో నామినేషన్ వేస్తానని తెలిపారు. తుక్కుగూడలో ప్రకటించిన 6 గ్యారెంటీలను అధికా రంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రమాణం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. టేకులపల్లి మండల అధ్యక్షుడు దేవా నాయక్, మండల శాఖ సభ్యులు ధర్మానాయక్, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రాజీనామా..
- ఎమ్మెల్యే దంపతులు ఏకపక్ష పాలనతో రాజీనామా అంటూ వ్యాఖ్య
- బీఆర్ఎస్ పార్టీకి మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆవేదన



**ఇల్లందు, నవంబర్ 4(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ఎన్నికల సమయంలో ఇల్లందులో భారత రాష్ట్ర సమితికి భారీ షాక్ తగిలింది. బయ్యారం మండలం బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్, మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అనుచరుడు మూల మధుకర్ రెడ్డి రాజీనామా చేశారు. శనివారం బయ్యారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హరిప్రియ దంపతులు ఏకపక్ష పాలనతో రాజీనామా చేయడం జరిగిందన్నారు. 2014లో తాను సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరి గ్రామస్థాయిలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లానని అన్నారు. 2014 నుండి 2018 వరకు కోరం కనకయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మండలానికి కేటాయించిన నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన హరిప్రియ దంపతులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమతో చేరిన నాయకులకు తప్పా అనుభవం ఉన్న నాయకులను దూరం పెట్టడం ఇష్టం వచ్చినట్లు ఎన్నికల సమయంలో ఉద్దేశపూర్వకంగా తనను విమర్శించడం సరికాదని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే హరిప్రియ దంపతుల వ్యవహారశైలి తీరుతో ప్రజాప్రతినిధులు పార్టీని వీడారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకి మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



## కొత్తగూడెం బీఎస్పీ అభ్యర్థిగా

# యెర్రా కామేష్ నామినేషన్

- రాజకీయాలలో విశ్వసనీయత విధేయత కలిగిన నాకే ప్రజల మద్దతు
- ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఎస్పి గెలుపును ఆపలేరు
- సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం

**కొత్తగూడెం, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ శనివారం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శిరీషకి సమర్పించారు. కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ స్థానం అయినప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన కామేష్ వైపుకే అధిష్టానం మొగ్గు చూపిందని, స్థానిక సమస్యలపై అధికార పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతరం గళం వినిపిస్తూ పోరాటాలు చేస్తున్నందుకు గాను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తొలి జాబితాలోనే టికెట్ ప్రకటించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతో పాటు శుక్రవారం నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న విషయం విధితమే. దీంతో శనివారం మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ ప్రజల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు. రాజకీయా లలో విశ్వసనీయత విధేయత కలిగిన తనకు ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కొత్తగూడెం నియోజకదవర్గంలో బీఎస్పి గెలుపును ఆపలేరని అది ప్రజా విజయమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సాయి, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, న్యాయవాది అంబటి రమేష్, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.